నేటి దినపత్రిక
సూర్య
సోమవారం
5 ఫిబ్రవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా



# ఆదిపత్య రాజకీయంలో ప్రొటోకాల్ రగడ

**స్వపక్షంలోనే విపక్షం**

- ఎమ్మెల్యే కాసు వర్సెస్ ఎమ్మెల్సీ జంగా
- సర్పంచుకు చెప్పామంటోన్న అధికారులు
- నాకు చెప్పలేదంటోన్న ఎమ్మెల్సీ జంగా
- గ్రామంలో రెండు వర్గాలుగా చీలిన వైసిపి
- ఒకరు ఫ్లెక్సీలు వేస్తే.. మరొకరు తొలగిస్తున్నారు
- ప్రొటోకాల్ విషయం నాది కాదు అంటోన్న ఎమ్మెల్యే కాసు
- ఇదేనా బీసీలకు ఇచ్చే మర్యాద అంటోన్న ఎమ్మెల్సీ జంగా

**నేటిదిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ఆధిపత్య రాజకీయాలకు నెలవుగా మారిన పల్నాడులో చిన్న విషయానికే రగఢ చోటు చేసుకుంటుందనడంలో ఏమాత్రం సందేహం లేదు.అయితే స్వపక్షంలోనే ఆధిపత్యం రాజకీయం నడిస్తే ఎలావుంటుందో ఇటీవల గురజాల నియోజవకవర్గంలో జరుగుతోన్న పరిణామాలే నిదర్శనం. పరిస్థితి ఎలావుందంటే స్వపక్షంలోనే విపక్షంలా మారుతోంది. ఈనేపధ్యంలో గురజాల నియోజకవర్గంలో జరుగతోన్న పరిణామాలు నువ్వా..నేనా అన్న విధంగా సాగుతున్నాయి.గురజాల సీటు విషయంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మధ్య పోరు సాగుతోంది. ఈనేపధ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తోన్న ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం గామాలపాడులో అధికారులు ఏర్పాటు చేశారు.తన స్వంత గ్రామమైన నన్ను పిలువకుండా కనీసం ప్రొటోకాల్ పాటించకుండా ఎలా చేస్తారని జంగా ప్రశ్నించారు. అంతకు ముందు గ్రామంలో ఏర్పఆటు చేసిన ఫ్లెక్సీలను కొందరు తొలగించడం జరిగింది. గ్రామంలో రెండు గ్రూపులుగా వైసిపి కేడర్ మారిన నేపధ్యంలో అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ తరుణంలో ఎమ్మెల్యే జంగా విలేకరుసమావేశంలో కార్యక్రమం చేయు విధానాన్ని తప్పుపట్టారు.అయితే ప్రొటోకాల్ విషయం నాది కదని అది అధికారులు చూసుకుంటారని ఎమ్మెల్యే కాసు తెలిపారు.ఇప్పటి వరకు అన్నఈ గ్రామాలలో లేని సమస్య ఇక్కడ ఎందుకు వచ్చిందో అధికారులు తెలుసుకోవాలన్నారు. ఈతరుణంలోఎమ్మెల్సీ, గ్రామ సర్పంచ్, ఎంపిటీసీలకు సోమవారం తెలియజేయాలని మంగళవారం యధా విధిగా కార్యక్రమం నిర్వహించాని అధికారులకు సూచించారుగిదిలావుండగా, గత మూడేళ్ళుగా ఇద్దరి మధ్య ఆధిపత్య రగఢ జరుగతూనే ఉంది. కొన్ని అంశాలలో బీసీలకు మిగతా 3వ పేజీలో

## ఆసరా కార్యక్రమానికి ప్రొటోకాల్ పై ఎమ్మెల్సీ జంగా ఫైర్



**దాచేపల్లి,మేజర్ న్యూస్**

మండలంలోని గ్రామాలపాడులో జరిగే ప్రభుత్వ ఆసరా కార్యక్రమానికి అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆసరా కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంగా తప్పు పట్టారు. తన సొంత గ్రామంలో కార్యక్రమం చేసేటప్పుడు చెప్పాల్సిన బాధ్యత మీకు లేదా ఇదేనా మీకు బీసీలపై ఉన్న ప్రేమ అని ప్రశ్నించారు. గ్రామంలో విభజించి పాలించు అన్న చందాన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పోకడ ఉందన్నారు. ఇదిలా ఉండగా , ఆదివారం వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొలాయి కార్యక్రమానికి శంకుస్థాపన చేయటానికి అధికారులు కార్యక్రమం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి మాకు చెప్పలేదు... జంగా అంటూ అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఇక్కడ నిర్వహించడానికి వీల్లేదు అంటూ జంగా అభిమానులు అడ్డుకున్నారు. ఈ విషయంపై స్పందించిన జంగా మా సొంత గ్రామంలో కార్యక్రమం నిర్వహించేటప్పుడు చెప్పాల్సిన బాధ్యత మీకు లేదా అని ప్రశ్నించారు? బీసీలు అంటే ఇంత చిన్నచూపు తగదని హితవు పలికారు. కాలం ఎప్పుడు ఒక లాగే ఉండదు అని దానికి అనుగుణంగా నడుచుకోవాలి అని అన్నారు. పార్టీ కోసం మేము ఎంతో కష్టపడ్డామని పార్టీ స్థాపించిన వారిలో నేను ఒక సభ్యున్ని అని మొదటి మిగతా 3వ పేజీలో

## నేటితో దశాబ్దాల సమస్యకు పరిష్కారం..

### ప్రతి ఇంటికి లక్షల రూపాయల లబ్ధి చేకూర్చాం..



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

దశాబ్దాల కాలం నాటి సమస్యకు నేటితో పరిష్కారం చూపించామని మహేష్ రెడ్డి అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డులో ఆదివారం ఉదయం జానపాడు-పిడుగురాళ్ల మధ్య గల రైల్వే ట్రాక్ పై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నుండి పిడుగురాళ్ల పట్టణంలో ఉన్న సమస్యలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిష్కారం చూపించిందన్నారు. దీనిలో భాగంగా జానపాడు రోడ్డులో ఫ్లైఓవర్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం వలన పిడుగురాళ్ల పట్టణంతోపాటు మండలంలోని జానపాడు, పందిటివారిపాలెం, జూలకల్లు, గుత్తికొండ గ్రామాలతో పాటుగా ఈ మార్గంలో మిగతా 3వ పేజీలో

## కృష్ణా రివర్స్ క్రాస్ ఈతల పోటీలో సత్తెనపల్లి వాసులు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

కృష్ణా రివర్స్ క్రాస్ ఈతల పోటీలో సత్తెనపల్లి వాసులు తమ సత్తా చాటారు. ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 24వ కృష్ణ రివర్ క్రాస్ 1.5 కీ.మి ఈత పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో సత్తెనపల్లి నుండి నిమ్మగడ్డ హనుమంతరావు, డాక్టర్ శ్రీధర్, షేక్ మొహమ్మద్ ఘనీ, షేక్ మహబూబ్ సైదా 1.5 కీ.మి ఈత పోటీల్లో పాల్గొని క్రాస్ చేయడం జరిగింది. 61.సం. విభాగంలో నిమ్మగడ్డ హనుమంతరావు రెండో విజేతగా నిలిచారు. వారిని పట్టణ ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

## అమరావతి - బెల్లకొండ రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

149 కోట్ల రూపాయలతో చేపట్టిన అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధికారులను ఆదేశించారు. అమరావతి మండలం జూపూడి లో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు. జూపూడి గ్రామాల్లో రోడ్డు నిర్మాణంలో భాగంగా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు వేయిస్తున్నామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని.. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

## మాచర్ల రూరల్ సిఐగా కె. సురేష్

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్



మాచర్ల రూరల్ సిఐ గా కె. సురేష్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఒంగోలు జిల్లాలోని పలు మండలాలలో ఎస్ఐగా విధులు నిర్వహించి ప్రమోషన్ పై ఇక్కడకు వచ్చారు. మాచర్ల రూరల్ సిఐగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన షేక్ సమీముల్లా బదిలీపై ప్రకాశం జిల్లా దర్శి వెళ్లినట్లు సమాచారం. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ సురేష్ మాట్లాడుతూ తన పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. పరిధిలోని ఆయా మండలాలపై దృష్టి సారించినట్టు ఆయన పేర్కొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలో చేరిన 50 కుటుంబాలు



వెల్దుర్తి, మేజర్‌న్యూస్

మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామానికి సుమారు 50 కుటుంబాల వారు,మాచర్ల పట్టణం 25వ వార్డుకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ 20 కుటుంబాలు వారు ఆదివారం వైసీపీని వీడి టిడిపిలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి జూలకంటి బ్రహ్మారెడ్డి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైసీపీని గద్దె దించేందుకు టిడిపి జనసేన కూటమిలో తాము చేరుతున్నట్లు వారు తెలిపారు.

# సీఎం జగన్ పాలనలోనే బీసీలకు సముచిత స్థానం: ఎమ్మెల్యే నంబూరు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్



గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం శ్రీ వైఎస్ జగన్ గారి పాలనలో బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం లభిస్తోందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండలం జూపూడి గ్రామానికి చెందిన బీసీ సోదరులు టీడీపీని వీడి వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ పాలనలో అందరికీ సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. బీసీ సోదరులకు రాజ్యాధికారం దక్కే దిశగా ఎన్నో పదవులు దక్కాయన్నారు. ఇప్పుడు నర్సరావుపేట ఎంపీ సీటు కూడా బీసీ అయిన అనిల్ కుమార్ యాదవ్ గారికి ఇచ్చి.. సీఎం జగన్ వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. సీఎం జగన్ పాలనలో తమకు దక్కుతున్న ప్రాముఖ్యతతో ఎంతోమంది బీసీలు వైఎస్సార్సీపీలో చేరుతున్నారన్నారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో బత్తుల అంకమ్మరావు, బత్తుల పుల్లమ్మ, చల్లా శ్రీలక్ష్మీ, చల్లా రామారావు, చల్లా రేణుక, బత్తుల దుర్గా రాణి, బత్తుల గురవమ్మ, ఒర్సు వెంకటమ్మ, బత్తుల శివరామకృష్ణ, బత్తుల కోటేశ్వరి, బత్తుల రాజు, బత్తుల ఏసుమణి తదితరులున్నారు.

# బీసీ కులాలు ఐక్యంగా ఉండాలి



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేటలోని జమిందార్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం నరసరావు పేట ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జయహో బీసీ సమావేశం విజయవంతమైంది. సమావేశంలో భారీ ఎత్తున బీసీలు పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీలు ఏ రకంగా నష్టపోయారో, బీసీలపై జరుగుతున్న అకృత్యాలు, అగాయిత్యాలను, ఈ సైకో పాలనలో బీసీలు అనుభవిస్తున్న కష్ట-నష్టాల గురించి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ ప్రస్తావించారు. బీసీలను రక్షిస్తూ వారి అభ్యున్నతిని కోరుకుంటూ నారా చంద్రబాబు నాయుడు బీసీ రక్షణ చట్టాన్ని తీసుకువచ్చి బీసీలకు అండగా ఉండి, జగన్ ప్రభుత్వంలో బలైపోయిన ప్రతి ఒక్కరికి.. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర , పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవి ఆంజనేయులు , నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చదలవాడ అరవింద్ బాబు , తాటి బోయిన చంద్రశేఖర యాదవ్ , రాష్ట్ర హెచ్ఆర్డి నెంబర్ వల్లెపు నాగేశ్వరావు , క్రమశిక్షణ సంఘ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరావు , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి యాదవ్ , నరసరావుపేట నియోజకవర్గ బీసీ అధ్యక్షులు తిరుమల కొండ నరసింహ , సీనియర్ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఆడుదాం - ఆంధ్రా ఛాంపియన్స్ కు బహుమతులు అందజేత

నరసరావుపేట, మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆడుదాం - ఆంధ్రా " జిల్లా స్థాయి పోటీల్లో పలు జట్లు విజేతలకు నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ట్రోఫీలు అందజేశారు..ఈ సందర్భంగా గోపిరెడ్డి మాట్లాడుతూ "ఆడుదాం - ఆంధ్రా" జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయి పోటీల్లో సైతం సత్తాచాటి ఛాంపియన్లుగా నిలవాలన్నారు..విద్యతో పాటు క్రీడలు కూడా చాలా అవసరం విద్యార్థులంతా క్రీడను అలవాటుగా చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు..ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు వైజాగ్ లో రాష్ట్రస్థాయి పోటీలో జరుగుతున్నాయని తెలిపారు..జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని చెప్పారు



అనంతరం నరసరావుపేట పట్టణంలో 1వ వార్డు చెందిన సయ్యద్ యాకూబ్ వలి టీమ్ వాలీబాల్, క్రికెట్, బ్యాట్మింటన్ విజేతగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో "ఆడుదాం -ఆంధ్రా" కార్యక్రమంలో పాల్గొన్న వివిధ క్రీడాకారులు తుదితరలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ పాత్రికేయులకు ఆర్థిక సహాయం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

అనారోగ్య కారణాలతో బాధపడుతున్న సీనియర్ పాత్రికేయులు పుల్లయ్య, మూర్తి లకు ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ కమిటీ మరియు కాకతీయ దినపత్రిక బృందం కలసి ఒక్కొక్కరికి 25 వేల రూపాయలను ఆదివారం మాచర్ల పట్టణంలోని అధ్యక్షుడు కొత్తమాసు శ్రీరామమూర్తి ఆఫీస్ నందు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా అధ్యక్షులు దాసరి భువన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మరియు పల్నాడు జిల్లా కన్వీనర్ విద్యా ధరణి మురళి, ఐజేయూ సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు హాజరయ్యారు. అతిధుల చేతుల మీదుగా సీనియర్ పాత్రికేయులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడు తున్న సీనియర్ పాత్రికేయులకు నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయడం హర్షణీయమని అన్నారు. తమకు ఆర్థిక సహాయం అందజేసిన సభ్యులకు మూర్తి, పుల్లయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. కమి టీ సభ్యులు కాకతీయ బృందం ముఖ్య అతిథులను సీనియర్ పాత్రికేయులను ఘనంగా సన్మానిం చారు. అంత కుముందు ముందు గా మాచర్ల నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గం మొట్టమొదటి కమిటీ సమా వేశం అధ్యక్షుడు కొత్తమాసు శ్రీరామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పలు అంశా లను చర్చిం చారు. మొట్టమొదటి సమావేశంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు దాసరి భువన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, పల్నాడు జిల్లా కన్వీనర్ విద్యాధరణి మురళి, ఐజేయు సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియ జేసి తమ అమూల్యమైన సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొత్తమాసు శ్రీరా మ్మూర్తి మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర జిల్లా నాయ కుల సలహాలు సూచన లను పాటిస్తూ, కమిటీ సభ్యులు అందరూ కలిం కట్టుగా పనిచేస్తూ ముం దుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కరీముల్లా, కోశాధికారి బి.చంద్రారెడ్డి గౌరవ అధ్యక్షులు ఆదివిష్ణు యాదవ్, బాహటం శేషు, కంభంపాటి మోహన్ రావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జనసైనికుల ఆత్మీయ సమావేశం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జాగు పాలెంలో ఉన్న మావులమ్మ తల్లి దేవస్థానం ముందు రాత్రి జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించిన జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్..ఆత్మీయ సమావేశం ముఖ్య ఉద్దేశం రానున్న సార్వత్రిక ఎన్నికల్లోతెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం ఏ అభ్యర్థి నైతే నిలబెడుతుందో ఆ అభ్యర్థిని ఉమ్మడిగా గెలిపించే బాధ్యత మన జనసైనికుల పై ఉందని తోటరాజా రమేష్ అన్నారు. మా వంతుగా పార్టీకి కష్టపడుతూ పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేయడానికి జనసైనికులు సిద్ధంగా ఉన్నామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ టిడిపి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తోటరాజా రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన పార్టీ నాయకులు జన సైనికులు, మండలనేని చరణ్ తేజ పాల్గొన్నారు.

## ఆధిపత్య రాజకీయంలో.. ప్రొటోకాల్ రగడ

(మొదటి పేజీ తరువాయి)

అనగదొక్కాలని ఎమ్మెల్యే పై జంగా ఆరోపణలు చేశారు.బీసీలకు నియోజకవర్గంలో సముచిత స్థానం ఇచ్చానని పదవులలో వారికే అగ్రతాంబూలం ఇచ్చామన్నారు. అనేక అవమానాలకు గురిచేశాడని ఎమ్మెల్సీ ఇటీవల జరిగిన అనేక సభలలో వ్యాఖ్యానించారు. కావాలనే నాపై ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాసు వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో గురజాల సీటు విషయంలో ఎమ్మెల్సీ జంగా అధిష్టానం వద్ద కోరడం జరిగింది. అధిష్టానం వద్ద ఏం జరిగిందో ఏమో కాని ఎమ్మెల్సీ వారి సామాజిక వర్గాల వారిలో సమావేశాన్ని నిర్వహించారు. ఒకానొక దశలో ఎమ్మెల్సీ ఎంపి దారి పట్టనున్నారన్న ప్రచారం కూడా జరిగింది. అయితే తాను రాజీనామా చేస్తున్నాట్లు అనలేదని అవి పుకార్లేనని అయితే అధిష్టానం నాకు టిక్కెట్ ఇస్తుందన్న నమ్మకం ఉందన్నారు. అయితే ఒక టిక్కెట్ ఇవ్వని పక్షంలో భౌవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు. ఈ తరుణంలో ఎమ్మెల్సీ వ్యాఖ్యలను, వస్తున్న ప్రచారాన్ని పరిగణలోకి తీసుకున్న వైసిపి అధిష్టానం జంగాను దూరం పెట్టిందన్న ప్రచారం జోరుగా సాగింది. ఈనేపథ్యంలో ఎంపి లావు కృష్ణదేవరాయలు పార్టీకీ, ఎంపి పదవికి రాజీనామా చేశారు.దీంతో జంగా కూడా ఆయన వెంటే నడుస్తారన్న ప్రచారం ఊపందుకుంది.కాగా వాటిని జంగా కొట్టిపారేస్తూనే అధిష్టానం పిలుపుకోసం ఎదురు చూస్తున్నారు.కాగా నియోజకవర్గంలో సీటు ఎవరికి ఇస్తారన్న విషయం అధిష్టానం తెలియజేసేంతవరకు ఇలాంటి రగఢ, ఆధిపత్య రాజకీయం నడుస్తూనే ఉంటుందనడంలో ఏమాత్రం సందేహం లేదు.

## ఆసరా కార్యక్రమానికి ప్రొటోకాల్‌పై ఎమ్మెల్సీ జంగా ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి పార్టీ అధికారంలో రావడానికి ఎన్నో త్యాగాలు చేశామని మీరు అది గుర్తుంచుకోవాలి అని అన్నారు. గ్రామాల్లో కొంతమందిని దగ్గరకు తీసుకొని వారి ద్వారా విభజించి పాలించాలన్న చందంగా మహేష్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.

## ఘనంగా మామిడి రాము అభినందన సభ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి రాము అభినందన సభ ఆదివారం ఘనంగా జరిగింది. గుంటూరు నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మామిడి గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వివిధ శాఖల మంత్రులు, ఎమ్మెల్సీలు మరియు ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడి తదుపరి ఆయనను శాలువా మరియు బొకేతో సత్కరించి అభినందిస్తున్న గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు గారు.ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మల్లెల రాజేష్ నాయుడు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తూర్పు కాపు సంక్షేమసంఘం నాయకులు మీసాల జోగినాయుడు మనుమరాలు బారసాల కార్యక్రమానికి వైయస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆదివారం హాజరయ్యారు. తదనంతరం చిన్నారి నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మీసాల రామునాయుడు, వైయస్సార్ సీపీ నాయకులు మునిసిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్‌రావు, పట్టణ మాజీ అధ్యక్షులు ఏవీఎం సుభాని, పంగులూరి వెంగళరాయుడు, మైనార్టీసెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, స్థానిక తూర్పు కాపు సంక్షేమ సంఘం నాయకులు లోలుగు మోహన్, లెంకా లక్ష్మణ, రెడ్డి శ్రీను, ధనుకోటి అప్పన్న, మీసాల రామప్పుడు, దన్నాన పండబ్బాయి, కె.ఎస్.ఆర్ శ్రీను, పి.యస్.ఆర్, పిన్నింటి సన్యాసి నాయుడు, పైలా సరోజినమ్మ, పప్పల రామారావు, లెంకా శ్రీనివాసరావు, పొదిలాపు ఈశ్వర్, జగ్రోత్ స్వామి, జగ్రోతి మావుళ్లు, గొర్లి అప్పలనాయుడు, కర్రోతి శరత్‌బాబు, గంట్యాడ భద్రయ్య, వన్నాన సతీష్‌బాబు, గోల్డ్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి విజేతలకు బహుమతుల అందజేత

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఆడదాం ఆంధ్ర మంగళగిరి నియోజకవర్గం నుండి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో కబాడీ పోటీలలో గెలుపొందన బాలికలు హసీనా, నీలిమాదేవి, కృష్ణకుమారి, లక్ష్మి, భార్గవి, నాగరాణి, ఆల్ఫాన్, ధనలక్ష్మి, అమాష బేబీ, భాను శ్రీ, గెలుపొందిన వారికి ఆదివారం వైసీపీ ఎంటిఎంసి అధ్యక్షులు, దొంతి రెడ్డి వేమారెడ్డి కబడ్డీ కిట్లు, టీ షర్టు షూస్, అందజేశారు. కబాడీ పురుషుల విభాగంలో మంగళగిరి నియోజకవర్గం నుండి జిల్లా, స్థాయిలో రన్నర్ గా గెలుపొందిన ప్రేమ్ కుమార్, నరేంద్ర, జస్వంత్, సుధాకర్, సాయి, ప్రసన్న,రాజేష్, నాగూరు బాజీ,అంజనేయులు, గణేష్, టీం కి షూస్, కిట్లు, అందజేశారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించడానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయన్నారు. క్రీడాకారులందరూ ఈ పోటీల్లో క్రీడా స్ఫూర్తితో మసలుకోవాలని సూచించారు. పిడి రమేష్, పిడి సాంబశివరావు కృషితో కబడ్డీ విన్నర్ రన్నర్గా గెలుపొందడానికి కృషి చేసినందుకు అభినందించారు.





# నేటితో దశాబ్దాల సమస్యకు పరిష్కారం..

(మొదటి పేజీ తరువాయి)



ప్రయాణించే కారంపూడి మండల ప్రజలకు రైల్వే గేటు సమస్య తీరుతుందన్నారు. ప్రస్తుతం పిడుగురాళ్ల పట్టణంలో రోజుకు సుమారు 50 కి పైగా రైళ్ల రాకపోకలు జరుగుతున్నాయన్నారు. ఈ క్రమంలో వివిధ పనుల నిమిత్తం ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు రైల్వే గేటు సమస్య తీవ్రంగా వేధిస్తుందన్నారు. ముఖ్యంగా వైద్య సేవల కోసం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోజులో 50 సార్లు రైల్వే గేటు వేయడం వలన ప్రజల పనులకు ఆలస్యం అవుతుంది అన్నారు. ఒక్కొక్కసారి రెండు రైళ్లు పోయేవరకు వేచి చూడాల్సి వస్తుందని. దాదాపుగా అరగంట సేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా వివిధ పనుల నిమిత్తం త్వరగా వెళ్లాల్సిన ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు రైల్వే గేటు వలన ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జఠిలమైన ఈ సమస్యను పరిష్కరించేందుకు రూ 52 కోట్ల రూపాయలతో ఫ్లై ఓవర్ మంజూరు చేయడం జరిగిందన్నారు. స్వతంత్రం వచ్చిన అనంతరం 75 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ప్రజలకు కృష్ణా జలాలు అందుతున్నాయని అన్నారు. జేజే ఎం పథకం ద్వారా నియోజకవర్గంలో మంచినీటి కష్టాలను తీరుస్తున్నామన్నారు. అలాగే పిడుగురాళ్ల పట్టణంలో ప్రతి ఇంటికి కృష్ణా జలాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పట్టణంలో అధిక భాగంలో ఇంటింటికి కృష్ణా జలాలను అందించామని అన్నారు. అతి కొద్ది రోజుల్లో పిడుగురాళ్ల పట్టణంలోని ప్రతి ఇంటికి కృష్ణా జలాలను అందిస్తామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని నమ్ముకుని ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతుందన్నారు. 2019 ఎన్నికలకు ముందు గురజాల నియోజకవర్గం అన్యాయాలకు, అక్రమాలకు అడ్డాగా ఉందన్నారు. అటువంటి సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనను గురజాల కు వెళ్ళవలసినదిగా ఆదేశించారన్నారు. తాను నియోజకవర్గంలో అడుగుపెట్టే సమయానికి పార్టీ పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు, బెదిరింపులు ,అక్రమ కేసులతో ఆనాటి పాలకపక్షం వ్యవహరించిందని అన్నారు. ఈ క్రమంలో అనేక సవాళ్లను ప్రతిఘటించి పార్టీ నాయకులు, కార్యకర్తలను కూడగట్టుకుని ఎన్నికల బరిలోకి దిగామన్నారు. గురజాల నియోజకవర్గ ప్రజలు తనను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనీ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు నిత్యం పాటుపడుతున్నానన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో పులివెందుల నియోజకవర్గానికి దీటుగా గురజాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. అలాగే అతి త్వరలో పిడుగురాళ్ల బైపాస్ పట్టణ ప్రజలకు అందుబాటులో వస్తుందన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో సుమారు 3471 కోట్లనాలుగు రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి లక్షల రూపాయల మేర లబ్ధి చేకూరింది అన్నారు. వైయస్సార్ ఆసరా, చేదోడు, అమ్మ ఒడి, విద్యా దీవెన, వృద్ధాప్య, వితంతు పింఛన్లు, ఆరోగ్యశ్రీ వంటి పని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారు. ఆయా పథకాల ద్వారా ప్రజల ఆర్థిక, వైద్య, విద్యా రంగాలలో ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని ద్వారా నేరుగా నిధులు ప్రజలబ్యాంక్ ఖాతాల్లోకి వెళుతున్నాయి అన్నారు. ప్రజా సంక్షేమ, అభివృద్ధి కోసం పనిచేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు మరల ఆశీర్వదించి రాబోయే రాష్ట్ర సాధారణ ఎన్నికల్లో అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి సత్యవతి, మాజీ ఎమ్మెల్సీ టీజీవి కృష్ణారెడ్డి, కుందుర్తి గురవాచారి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతా రామారావు, మండల అధ్యక్షుడు చల్లా పిచ్చిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడాల వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పిటిసి వీరభద్రుని రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రేపాల శ్రీనివాసరావు, భువనాసి ఎల్లారావు, వాణిజ్య విభాగం నాయకులు జూలకంటి శ్రీనివాసరావు, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ శెట్టిపల్లి పూర్ణ, యూత్ నాయకులు గొట్టుముక్కల పవన్ రెడ్డి, ఉన్నాం నరసింహారావు, గుణం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కత్తెరపు వాసుదేవ రెడ్డి, మాదాల కిరణ్, శారద,కే, సుందర్ రావు, అబ్దుల్లా, చల్లగుండ్ల స్వామి, చింత రెడ్డి వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గిరి కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# 'ఆసరా'గా నిలిచాం.. ఆశీర్వదించండి: ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి








రెంటచింతల మేజర్ న్యూస్

రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వం తరపున ఆసరాగా నిలిచిన సీఎం జగన్మోహన్ రెడ్డిని రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఆశీర్వదించాలని వైకాపా పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. ఆదివారం ఆయన స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కింద రూ. 7కోట్ల22 లక్షల నిధులు 738 స్వయం సహాయక సంఘాల సభ్యులకు జమ కానున్నాయన్నారు. 2019 ఎన్నికల సమయంలో జగనన్న ఆ రోజుకు డ్వాక్రా మహిళలు ఎంత బకాయిలు ఉన్నారో వాటిని నాలుగు విడతల్లో ఇస్తానని చెప్పిన మాటకు కట్టుబడి నేటితో ఆ మొత్తాన్ని మీకు చెల్లించారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన మాటను నెరవేర్చి తన హామీని నిలబెట్టుకున్న ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే కుటుంబాలు కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళాసాధికారతకు పెద్దపీట వేశారన్నారు. ఆసరా పథకం ద్వారా మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి పథకం ప్రజలకు అందుతోందన్నారు. ప్రతి పథకంలోనూ మహిళలకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లబ్ది చేకూరిందన్నారు. మహిళలకు అన్ని విధాల మేలు చేసిన ప్రభుత్వం తమ ప్రభుత్వమేనన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో విపక్ష నేత కొత్త నాటకంతో మీ భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ మోసం చేసేందుకు వస్తున్నారని, వారి మాయమాటలు నమ్మి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించి జగనన్న అందరి కుటుంబాల్లో ఆనందం నింపారని, మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలంటే రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయం సాధించేందుకు అందరూ అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్రావు, జెడ్పీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, వైఎస్ఆర్సిపి మాజీ మండల కన్వీనర్ పూజల రామయ్య, మొర్తల ఉమా, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, ఏరువ శౌర్రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మద్దిరాల కృష్ణారెడ్డి, ముత్తయ్య యాదవ్, పమ్మి సీతారామిరెడ్డి, సంపూర్ణమ్మ సాయి మార్కొండ రెడ్డి , శౌరెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల కోసం శ్రమిస్తున్న కారంపూడి వీఆర్వో కృష్ణ ప్రసాద్






కారంపూడి, మేజర్‌న్యూస్

జనవరి 27 నుండి ఈ నెల 9వరకు పేదలకు అందించిన ఇళ్ల పట్టాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేయనుంది. ఈ ఉచిత రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వీఆర్వోలు నిర్వహిస్తారని, జిల్లా కేంద్రాల్లో జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించింది. 27వా తేదీ జనవరి నుండి రిజిస్ట్రేషన్లు చేపట్టాలని అధికారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి సూచించారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం ద్వారా లబ్దిదారులకు అందించిన ఇంటిపట్టాలను గ్రామ, వార్డు సచివాలయాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వాధికారులకు అవగాహన సదస్సును గుంటూరు కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ మేరకు అతి త్వరలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించాలని రాత్రి 12:00 గంటలు అవుతున్న వారి సిబ్బందితో కొనసాగించారు.

## నిత్య సహాయమాత 58వ మహోత్సవాలు



మాచర్ల, మేజర్‌న్యూస్

నిత్య సహాయమాత 58వ మహోత్సవాలు ఆదివారం మాచర్ల పట్టణంలోని ఆర్సీఎం చర్చి ఆవరణలో పతాకావిష్కరణతో ప్రారంభించారు. ఫాదర్ కొమ్మారెడ్డి, లూర్దు మరెడ్డి హైదరాబాద్ వారు తమ సందేశం తెలియజేసారు. అనంతరం ఫాదర్ కొమ్మారెడ్డి రాయపురెడ్డి క్రైస్తవ భక్తులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఆత్మీయ విందు జరిగింది. ఆదివారం నుండి 13 వ తారీకు వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయని ఫాదర్ రాయపరెడ్డి తెలియజేశారు.



## బ్రాహ్మణపల్లి లో పలువురుని పరామర్శించిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

పిడుగురాళ్ల మేజర్ న్యూస్

పిడుగురాళ్ల మండలం బ్రహ్మనపల్లి గ్రామానికి చెందిన వీరంకి శ్రీనివాసరావు ఇటీవల యాక్సిడెంట్ అయ్యి అకాల మరణం చెందిన కారణంగా వారి కుటుంబసభ్యులను ఓదార్చి, మనోధైర్యం చెప్పిన రాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి అనంతరం బ్రహణపల్లి గ్రామానికి చెందిన బాలికపై అత్యాచార ఘటన జరిగిన కారణంగా బాలికను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి



## గ్రామ స్వరాజ్యపు కలలు సాకారం
# జగనన్నతోనే సాధ్యం: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ప్రతి గ్రామంలో గ్రామ స్వరాజ్యాన్ని సాక్షాత్కారింపచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ దేనని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు మండలం ఊటుకూరులో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, రూ. 15 లక్షతో నిర్మించి సీసీ రోడ్లను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా చాలా గ్రామాల్లో కనీసం పంచాయతీ భవనాలు లేని దుస్థితి ఉండేది. కానీ సీఎం జగన్ వచ్చిన తర్వాత పాలనను గ్రామానికి తెచ్చారన్నారు. ప్రతి గ్రామంలో ప్రజా సంక్షేమం కోసం సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు నిర్మించారన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి నాణ్యమైన విద్య అందిస్తూ భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నారన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని మరిచిపోతే.. మళ్లీ సీఎం వైఎస్ జగన్ తండ్రి కంటే నాలుగు అడుగులు ముందుకేసి ప్రతి రంగంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. ఊటుకూరులో నాలుగున్నరేళ్ల కాలంలో రూ. 13.67 కోట్లతో సంక్షేమ పథకాలు, రూ. 3.78 కోట్లతో అభివృద్ధి పనులు చేశారన్నారు. గత ప్రభుత్వం ఇందులో కనీసం నాలుగో వంతు నిధులు ఇవ్వగలిగిందా అని ప్రశ్నించారు. ఎంతోమంది పేదల సొంతింటి కలలను తీర్చేలా జగనన్న కాలనీలు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. గత ప్రభుత్వ పాలనకు, సీఎం వైఎస్ జగన్ పాలనకు తేడా గమనించాలని ప్రజలకు సూచించారు. తాము మంచి చేశామని భావిస్తేనే ఓటు వేయండి అని సీఎం జగన్ ధైర్యంగా చెబుతున్నారంటే.. చేసిన మంచిపై ఎంతో నమ్మకముంటేనే అలా చెప్పే దమ్ము, ధైర్యం ఉంటాయన్నారు. తాము మంచి చేశామని భావిస్తేనే తమకు ఓటు వేయాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్ లా అభివృద్ధి చేశాం.. మాకు ఓటు వేయండి అడిగే ధైర్యం ప్రతిపక్షాలకు ఉందా అని ప్రశ్నించారు. అనంతరం ఊటుకూరు జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన రెండు ఇళ్లలో జరిగిన గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# వైసీపీ విడి టిడిపిలో ఎస్సీ, ఎస్టీలు 60 కుటుంబాలు చేరిక



కారంపూడి మేజర్‌న్యూస్
నవరత్నాల పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుంది అని మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి జూల కంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం కారంపూడి సుద్ద గుంతల కాలనీ లో బీసీ, ఎస్టీ వర్గాలకు చెందిన 60 కుటుంబాల వారు బ్రహ్మారెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. బ్రహ్మా రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బ్రహ్మా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సంపూర్ణ మధ్యపాన నిషేధం అని చెప్పి మాట తప్పిన వ్యక్తి జగన్ కాదా అని ప్రశ్నించారు. అధికారం లోకి వచ్చిన వారంలో సీ పీ ఎస్ రద్దు చేస్తాను అని చెప్పి మాట తప్పిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నా ఎస్సీ లు, నా ఎస్ టీ లు, నా బీసీ లు, నా మైనారిటీ లు అని ప్రగల్భాలు పలికే జగన్ వారికి ఏమి మేలు చేశారు అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ లను నిర్వీర్యం చేసి ఆ నిధులను దారి మళ్లించి మోసం చేసిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో వరికపూడి సెల పూర్తి చేస్తేనే నామినేషన్ వేస్తాను అని చెప్పి ఇప్పుడు ఎన్నికలకు ఆరు నెలలు ముందు శంకుస్థాపన పేరుతో నియోజక వర్గ ప్రజలను వంచించిన వ్యక్తి పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి అని విమర్శించారు. శంకుస్థాపన చేసి మూడు నెలలు గడిచినా పనులు ఎందుకు ప్రారంభించలేదు అని ప్రశ్నించారు. నాలుగు సార్లు అతనికి ఎమ్మెల్యే అవకాశం ఇచ్చినా జరిగిన అభివృద్ధి ఏమిటి అని ప్రశ్నించారు. ఒక్క అవకాశం తనకు ఇస్తే మాచర్ల రూపు రేఖలు మారుస్తాను అని బ్రహ్మ రెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఫ్యాక్షన్‌ను రూపుమాపి శాంతియుత వాతావరణం నెలకొల్పి ప్రజలకు స్వేచ్ఛా వాయువులు ప్రసాదిస్తాను అని హామీ ఇచ్చారు. భూ కబ్జా దారుల ఆట కట్టించి పేద ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య, మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు చప్పిడి రాము, బోర్లేడి శ్రీనివాసరావు, మాజీ ఉప ఎంపీపీ పంగులూరు పుల్లయ్య, పట్టణ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, బీసీ సెల్ అధికార ప్రతినిధి గోరంట్ల నాగేశ్వర రావు, మండల ప్రధాన కార్యదర్శి తోట నరసింహారావు తెలుగు యువత అధ్యక్షులు తుపాకుల రత్తయ్య, నాయకులు పలిశెట్టి శ్రీనివాసరావు. జాని, ఉన్నం శ్రీనివాసరావు, బాలూ నాయక్, కాల్వ పేరయ్య, వసంత రామారావు, కరణం రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా జగనన్న గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట మేజర్‌న్యూస్
నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలంలోని నల్లగార్లపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ విలేజ్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన ప్రతి ఒక్కరికీ సచివాలయాల ద్వారా ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు వస్తే గతంలో పట్టణాలకు వెళ్లేవారని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లోనే విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేయడంతో ప్రజలకు సత్వరం సేవలు అందుతున్నాయి అన్నారు. నల్లగార్లపాడు గ్రామంలో 2.60 కోట్ల రూపాయలు అభివృద్ధి చేసాం అని గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్ బి కే బిల్డింగ్, వైయస్సార్ హెల్త్ క్లినిక్, సి.సి రోడ్లు, డ్రైనేజీలు, అదేవిధంగా ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు, జల జీవన్ మిషన్ పథకం ద్వారా మంచి నీరు పథకం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మండల అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీ లు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అబద్ధాల యుద్ధాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు: ప్రత్తిపాటి

### ప్రత్తిపాటి సమక్షంలో 100 కుటుంబాలు తెదేపాలో చేరిక



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: జగన్ అబద్ధాల యుద్ధాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. సిద్ధం అంటూ ఊరూరా సభలు పెడుతూ జగన్ చెప్పిన అబద్ధాల్నీ మళ్లీమళ్లీ చెబుతూ జనాన్ని మోసం చేయా లని చూస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ అడుగుతున్నట్లు ప్రజలు కూడా రెండు బటన్లు నొక్కడానికి సిద్ధంగా ఉన్నారని, కానీ అది అతడిని, అరాచక గ్యాంగ్‌లను శాశ్వతంగా ఇంటికి పంపించడానికేనని గుర్తుంచుకోవాలన్నారు ప్రత్తి పాటి. సిద్ధం సభల్లో మాట్లా డితే 99శాతం హామీలు అమలు చేశామంటున్న జగన్ ఆ విష యంలో తెదేపాతో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఇదే సమయం లో జగన్ వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరు అతడి ఓటమికి తప్పక స్టార్ క్యాంపైనర్‌లు పనిచేస్తారని స్పష్టం చేశారు. చిలకలూరిపేట సుగాలి కాలనీ, మార్కండేయ నగర్, భావనష్ నగర్ ప్రాంతాలకు చెందిన 100 కుటుంబాలు ఆదివారం ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నాయి. స్థానిక క్యాంపు కార్యా లయంలో నిర్వహించిన కార్యక్ర మంలో వారికి ప్రత్తిపాటి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్ అబద్దాలను, విషపు ప్రచారాల్ని ఎక్కడికక్కడ ఎండగట్టడంతో పాటు అంతా ఐక్యంగా పనిచేసి తెదేపా, జనసేన అభ్యర్థులను గెలిపించుకుందామ న్నారు. పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుని పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పిలు పునిచ్చారు. అయిదేళ్లుగా రాష్ట్రం లో కొనసాగుతున్న దుర్మార్గ పాల నను అంతం చేయాలంటే కుల మతాలకు అతీతంగా ఎవరి పాత్ర వారు పోషించాలన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీలో కనీస గౌరవం లేదని వ్యాఖ్యానించారు. ఇదే సమ యంలో చిలకలూరిపేట నియో జకవర్గం అన్నివిధాల అభివృద్ధి చెందాలంటే తెదేపా అధికారంలోకి రావాలని వివరించారు. ఈసారి పార్టీ అధికారంలోకి రావడంతోనే చిలకలూరిపేట పట్టణంలో సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి పెడతామని, రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, గృహ నిర్మాణానికి సంబంధించి ప్రతిఒక్కరికీ మేలు చేసే బాధ్యతను తాను తీసు కుంటానని ఆయన తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాల్లో చింతలపూడి శ్రీనివాసరావు



పిడుగురాళ్ళ, దాచేపల్లి, గురజాల, మాచవరం, మేజర్‌న్యూస్:
పుట్టినరోజు సందర్భంగా గురజాల నియోజకవర్గంలోని అనాథలకు, వృద్ధులకు అన్నదానం చేయడం ఆనందం గా ఉందని చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, 2019 గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతలపూడి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పిడుగురాళ్ళ, మాచవరం దాచేపల్లి, గురజాల మండలాల్లోని అనాథ పిల్లలకు, వృద్ధులకు ఆదివారం పండ్లు, స్వీట్లు పంచి అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు, పిల్లలతో చింతలపూడి శ్రీనివాసరావు కేక్‌ని కట్ చేయించి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. దాచేపల్లి మండలంలో అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దేవరపల్లి సరస్వతి అనే ఆర్యవైశ్య వృద్ధురాలికి రూ.10వేలను సోదరుడు, పల్నాడు హాస్పిటల్స్ అధినేత డాక్టర్ చింతల పూడి అశోక్‌కుమార్ రమ్యహారికదంపతుల కుమారుడు ఆరవ్ చౌదరి, కూతురు అద్వైత చేతుల మీదుగా డబ్బును ఇప్పించారు. తమకు సాయం అందించి అన్నదానం నిర్వహించిన చింతలపూడి శ్రీనివాసరావు కు ఆశ్రమ నిర్వాహకులు, ఆర్యవైశ్య వృద్ధురాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పిడుగురాళ్ళ లోని పల్నాడు ఒయాసిస్ లో శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు కేక్ ను కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ట్రస్ట్, హాస్పిటల్స్, ఒయాసిస్ స్టాఫ్‌కు, అభిమానులకు అన్నదానాన్ని నిర్వ హించారు. తొలుత పిడుగురాళ్ల లోని ఆదర్శ కాలనీకి మీ కోసం మీ చింతలపూడి కార్యక్రమంలో భాగంగా వీధి లైట్లు కావాలని కాలనీ వాసులు అడగ్గా రూ.లక్షలతో లైట్లు వాటి కిట్లను శ్రీనివాసరావు అందించారు. అన్నదాన కార్యక్రమంలో శ్రీనివాసరావు వెంట సోదరుడు డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

## బీసీలకు అండగా జగనన్న ప్రభుత్వం

### ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

### వన్నాయపాలెంలో బీసీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం



పెద్దకూరపాడు మేజర్‌న్యూస్
బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం తమదేనని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. బెల్లంకొండ మండలం వన్నాయపాలెం గ్రామంలో రూ.35 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు అన్ని రకాలుగు అండగా నిలిచామన్నారు. వన్నాయపాలెంలో బీసీలు ఎక్కువగా ఉన్నారని వారంతా వైఎస్సార్సీపీకి అండగా నిలిచారన్నారు. పేద, చిన్న, సన్నకారు రైతులు ఎక్కువగా ఉన్న గ్రామం కాబట్టి శుభకార్యాలు జరుపుకోవడానికి వీలుగా కమ్యూనిటీ హాల్ నిర్మించామన్నారు. వన్నాయపాలెంలో ప్రజలకు నాణ్యమైన పౌరసేవలు అందించేందుకు సచివాలయం, హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రం నిర్మించామన్నారు. గ్రామంలో రోడ్లు బాగుచేసి డ్రైనేజీలు నిర్మించామన్నారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మంచి చేసే వారిని గుర్తించి వారికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. తాను మంచి చేశానని భావిస్తేనే తనకు ఓటు వేయాలని సూచించారు. తాను అభివృద్ధి చేశాను కాబట్టి ధైర్యంగా ఓటు అడుగుతున్నానన్నారు.

## ఘనంగా ఛార్టర్ డే వేడుకలు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:
లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ ఆధ్వర్యంలో లయన్స్ సోషల్ మీట్, ఛార్టర్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో లయన్స్ గవర్నర్ మేళం కృపానందం, పూర్వ గవర్నర్ విజయకుమారరెడ్డి, జోన్ పరిధిలోని నాలుగుక్లబ్బు బాధ్యులు పాల్గొన్నారు. జోన్ ఛైర్మన్ తోట చినసాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ క్లబ్బులో సభ్యుల సంఖ్య పెంచడం, సేవాకార్యక్రమాలు పెంచడం సభ్యులందరు బాధ్యతగా భావించాలని, మన సేవలు మరిన్ని స్వచ్ఛంద సంస్థలకు మార్గదర్శనం కావాలని సూచించారు. తరువాత ఉత్తమ సేవలందించిన క్లబ్బులకు, సభ్యులకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెూస్ట్ క్లబ్ గా సత్తెనపల్లిక్లబ్ వ్యవహరించింది. క్లబ్ అధ్యక్ష కార్యదర్శి తో కలసి సభ్యులందరు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్



శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వారి నివాసంలో పలువురి లబ్దిదారులకు పంపిణీ చేశారు. మొత్తం రూ.5లక్షల ఐదు వేల రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ చేయగా అత్యధికంగా షేక్ సాలిమున్నిసా కి ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి రూ.3లక్షలు మంజూరు అయ్యాయి. ఆరోగ్య సమస్యలతో, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తమకు సహాయం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్‌కి ధన్యవాదాలు చెప్పి, రుణపడి ఉంటామని లబ్దిదారులు తెలిపారు.

## గ్రూప్-2 ప్రిలిమ్స్: చెక్-ఇన్-టెస్ట్

## భారతీయ చరిత్ర

# గాంధీజీ దృష్టిలో రామరాజ్యం అంటే..?



**1. ప్రాచీన భారతదేశ చరిత్రలో గంగానదికి దక్షిణంగా గల ప్రాంతం ఈ విధంగా పిలవబడింది?**
1. అనర్తి 2. తక్షశిల
3. చోళ
4. పై మూడింటిలో ఒకదానిని మించిన జవాబు ఉన్నది.

**2. భారతీయ ఉపఖండంలో ఇనుము వాడకం సుమారుగా ఎప్పటినుండి మొదలయింది?**
1. 9000 సంవత్సరాలకి పూర్వం
2. 12000 సంవత్సరాలకు పూర్వం
3. 6000 సంవత్సరాలకు పూర్వం
4. ఇవేవీ కావు

**3. భారతీయ ఉపఖండంలో ఇనుము వాడకం ప్రారంభమయినది?**
1. 15000–1000 బి.సి. 2. 3000–1500 బిసి
3. 8000–7000 బిసి 4. ఇవేవీ కావు

**4. బీహార్‌లోని బౌద్ధ విక్రమశిల విశ్వవిద్యాలయంను స్థాపించినది?**
1. గోపాల 2. ధర్మపాల
3. దేవపాల 4. రవికీర్తి

**5. క్రీస్తుపూర్వం రెండో శతాబ్దిలో సంస్కృతంలో రాయబడి మరియు సుదర్శన తటాకం మరమ్మత్తుల గురించి చెప్పే జునాఘడ్ శాసనాన్ని జారీ చేసినది?**
1. హర్ష 2. కనిష్క
3. రుద్రదమన 4. పై మూడింటిలో ఒక దానిని మించిన జవాబు ఉన్నది.

**6. అలహాబాద్ సమీపంలోని గర్వా దేవాలయం మరియు ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ దియోగర్ దశావతార దేవాలయాలు శిధిలాలు ఎవరి వాస్తుకళలకు చెందినవిగా చెప్పబడుతున్నాయి?**
1. మౌర్యులవి 2. గుప్తులవి
3. రాష్ట్రకూటులవి 4. పై మూడింటిలో ఒకదానిని మించి జవాబు ఉన్నది.

**7. కుమారగుప్తుడిచే స్థాపించబడి హర్షుడుచే 100 గ్రామాలు దానం చేయబడిన నలందా విశ్వవిద్యాలయంతో సంబంధం కలిగిన ఆచార్యులు?**
1. ధర్మపాల 2. శీలభద్ర
3. హుయాత్సాంగ్ 4. పై మూడింటిలో ఒక దానిని మించిన జవాబు ఉన్నది.

**8. ఢిల్లీ సుల్తానుల కాలంలో ఇల్బారి అనే పదం?**
1. నాణెములతో సంబంధం కలది
2. ఇదో తెగకు చెందిన పదం 3. ఇదొక పన్ను
4. మూడు ఆప్షన్స్‌లో రెండు ఆప్షన్లు నిజం అయినవి.

**9. ఈ క్రింది యుద్ధాలలో పాల్గొన్న ప్రత్యర్థులలో సరికాని జతను గుర్తించండి?**
1. హాల్దీ ఘాట్ యుద్ధం – మహారాణా ప్రతాప్ మరియు అక్బర్
2. మొదటి పానిపట్టు యుద్ధం – బాబర్ మరియు ఇబ్రహీం లోడి
3. రెండవ పానిపట్టు యుద్ధం – టిప్పుసుల్తాన్ మరియు మరాఠాలు
4. పై మూడింటిలో ఒక దానిని మించిన జవాబు ఉన్నది.

**10. తబకత్–ఇ–అక్బరి అనే గ్రంథం దాదాపుగా అబుల్ ఫజల్ రాసిన అక్బర్ నామాతో సరిపోల్చదగిన సమాచారంతో ఉన్నది. కాగా దీనిని రచించినది ఎవరు?**
1. గుల్‌బదన్ బేగం 2. నిజాముద్దిన్ అహ్మద్
3. అబ్దుల్ హమీద్ బహోరీ 4. తబతబ

**11. నేనే ఖలీఫా అంటూ నాణెములను ముద్రించటమే కాక శుక్రవారం మసీదులో తానే దేవుదనంటూ సంబోధించుకున్నది ఎవరు?**
1. అల్లా ఉద్దీన్ ఖిల్జీ 2. మహమ్మద్ బీన్ తుగ్లక్
3. గియాజుద్దీన్ తుగ్లక్
4. కుతుబుద్దీన్ ముబారక్ ఖిల్జీ

**12. చోళుల కాలంలో ఈ క్రింది వానిలో భిన్నమయినది?**
1. తట్టార్ పాట్టం 2. కళ్యాణ నక్కాణం
3. ఉప్పాయం 4. ఎన్నాయిరై

**13. రాజరాజచోళుడి తంజావూర్ బృహదీశ్వరాలయానికి సంబంధించినది?**
ఎ. ఈ ఆలయ నిర్మాణానికి కావలసిన నిధులను కల్యాణీ చాళుక్య ఖజానా నుండి దోచారు.
బి. తంజావూరు బృహదీశ్వరాలయం కింద రాజరాజచోళుడి సమాధి ఉందని చెపుతారు.
సి. తంజావూరు బృహదీశ్వరాలయం పదహారు అంతస్థుల నిర్మాణం
డి. తంజావూరు బృహదీశ్వరాలయం నయనార్లు అనే మతశాఖ వారిచే పూజింపబడింది.
1. పై నాలుగు ఆప్షన్‌లలో నాలుగూ నిజం
2. పై నాలుగు ఆప్షన్లలో మూడు నిజం
3. పై నాలుగు ఆప్షన్లలో ఒక్కటి మాత్రమే నిజం
4. పై నాలుగు ఆప్షన్లలో రెంధు ఆప్షన్లు నిజం.

**14. సూఫీమత దర్వేష్‌లను వారికి చెందిన సూఫీశాఖలతో సరిగ్గా జత చేయండి?**
1. నిజాముద్దీన్ జాలియా ఎ. నక్షాబంది
2. బహవుద్దీన్ జకారియా బి. ఖాద్రీ
3. అహ్మద్ సర్ హిందీ సి. చిస్టి
4. మిలాన్ మిర్ డి. సుహ్రావర్ది
1. 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
2. 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
3. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
4. 1–బి, 2–సి, 3–ఎ, 4–డి

**15. ఈ క్రింది వానిలో సూఫీకి సంబంధించి సరికాని జతను గుర్తించండి.**
1. ఫన – దేవుడిపై అచంచల విశ్వాసం
2. జికర్ – దేవుడిపై నిరంతర ధ్యానంలో ఉండేవారు
3. సమ – కీర్తనలు ద్వారా దేవుడిని ఆరాధించడం
4. వజౌది – దేవునిపట్ల ఉపవాస దీక్ష


**16. భారతదేశం నుండి సూరేకారంను ఎగుమతి చేసుకున్న యూరోపియన్లు ఎవరు?**
1. పోర్చుగీసు 2. డచ్ వారు
3. డేన్‌లు 4. ఫ్రెంచ్ వారు

**17. భారత జాతీయోద్యమంలో గాంధీజీకి సంబంధించిన అంశాలతో నిజం అయినది?**
1. 1921లో గాంధీజీని ఆంగ్లేయులు అరెస్టు చేసారు.
2. చౌరీ–చౌరా సంఘటన వల్ల మహాత్మా గాంధీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ఆపివేసారు.
3. గాంధీ తన జీవితంలో మొట్టమొదటి బహిరంగ సభను బెనారస్ హిందూ యూనివర్సిటీలో చేసారు.
4. పై మూడు ఆప్షన్స్‌లో ఒక్కటి మాత్రమే నిజము.

**18. మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కి చెందిన పత్రిక ఏది?**
1. జమిందార్ 2. ది కామ్రేడ్
3. అల్ హిలాల్ 4. పై మూడింటిలో ఒకటికి మించిన నిజం ఉంది.

**19. 1940లో ఆచార్య వినోబాబావే వ్యక్తి సత్యాగ్రహాన్ని ప్రారంభించినది**
1. పున్నపర్ వయలార్, కేరళ
2. నాడియా–ఖేద్‌జిల్లా, గుజరాత్
3. పౌనార్–మహారాష్ట్ర
4. శివారాంపల్లి, హైదరాబాద్, తెలంగాణ

APPSC గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 25న నిర్వహిస్తున్నారు. తెలంగాణలో కూడా త్వరలో గ్రూప్ పరీక్షల షెడ్యూలు వచ్చే అవకాశం ఉంది. ఈ పరీక్షలకు సిద్ధమౌతున్న అభ్యర్థులు భారతదేశ చరిత్రలో తమ ప్రిపరేషన్ స్థాయిని పరీక్షించుకునేందుకు కొన్ని ప్రామాణిక ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రాన్ని ఇస్తున్నాం.. ముందుగా ప్రశ్నలకు సమాధానాలను గుర్తించి తరువాత జవాబులు సరిచూసుకోండి.. ఈ 30 ప్రశ్నలలో మీరు గనుక కనీసం 15 ప్రశ్నలకు సరియగు జవాబులు గుర్తించితే చరిత్ర విభాగంలో మీ సంసిద్ధత బాగున్నదని చెప్పవచ్చు.




**20. ఎప్పటిలోగా భారతదేశం నుండి వైదొలగుతామని, అప్పటి ఇంగ్లాండ్ ప్రధాని అట్లీ 1947 ఫిబ్రవరి 20న ఒక ప్రకటన జారీ చేసారు?**
1. ఆగష్టు 1947 2. జూన్ 1948
3. జనవరి 1948 4. ఇవేవీ కావు

**21. 1932లో ఆల్ ఇండియన్ హరిజన సంఘ్‌ని స్థాపించినవారు?**
1. డా. బి.ఆర్. అంబేద్కర్
2. బాబూ జగజ్జీవనరాం 3. జ్యోతిబాపూలే
4. మహాత్మాగాంధీ

**22. భారత జాతీయోద్యమం ఒకపక్క జరుగుతుండగానే దానికి సమాంతరంగా భారతీయ రాష్ట్రాలయిన కశ్మీర్‌రాజా, హైదరాబాద్ నిజాం, ట్రావెన్‌కోర్ రాజాలు జరిపిన ఉద్యమాన్ని ఇలా పిలిచారు?**
1. స్వరాజ్ ఉద్యమం
2. సంస్థానాల ప్రజా ఉద్యమం (State Peopels Movement)
3. ప్రజా మండలి ఉద్యమం 4. ఇవేవీ కావు.

**23. స్వదేశీ వస్తు వాడకం, విదేశీవస్తు బహిష్కరణ అనే కార్యక్రమం ఏ జాతీయోద్యమ ఘట్టంలో మొట్టమొదటిగా చూడగలం**
1. స్వయం పరిపాలనోద్యమం
2. సైమన్ కమిషన్ రాకడ సందర్భంగా
3. బెంగాల్ విభజన సందర్భంగా
4. పై నాలుగింటిలో ఒక దానికి మించిన జవాబు ఉన్నది.

**24. బీహార్‌లో చంపారన్ సత్యాగ్రహం చేస్తున్నపుడు (1917) గాంధీజీని విషప్రయోగం నుండి కాపాడింది ఎవరు?**
1. రవీంద్ర పాఠక్ 2. బతాక్ మెయిన్
3. హమీద్ అన్సారీ 4. రాజేంద్రప్రసాద్

**25. 1906 కలకత్తా జాతీయ కాంగ్రెస్ సమావేశంలో స్వరాజ్య అనే పదాన్ని మొట్టమొదటగా ప్రవేశపెట్టినది?**
1. ఎ.ఓ. హ్యూమ్ 2. గోపాలకృష్ణగోఖలే
3. దాదాబాయి నౌరోజీ 4. బద్రుద్దీన్ త్యాబ్జి

**26. కేబినెట్ మిషన్ ప్లాన్ (1946) మంత్రిత్రయ రాయబారం అనేది భారతదేశానికి రావటానికి కారణం**
ఎ. జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి
బి. భారతదేశానికి అధికారాన్ని బదిలీ చేయవలసిన రాజ్యాంగపరమయిన చర్చల కొరకు
సి. పాకిస్తాన్ కొరకు దేశవిభజన డిమాండ్ చేస్తున్న జిన్నా వాదనలు వినడానికి
1. సి మాత్రమే 2. ఎ మాత్రమే
3. బి మాత్రమే 4. పై ఎ,బి,సి ఆప్షన్స్‌లో ఒకదానికి మించిన అంశాల కొరకు కేబినెట్ మిషన్ ప్లాన్ వచ్చినది.

**27. గాంధీ దృష్టిలో రామరాజ్యం భావనలో నిజం ఐనది**
ఎ. ప్రజలందరూ సుఖ సంతోషాలతో బ్రతికేది
బి. రామరాజ్యంలో హింసకు తావులేదు
సి. ఏ కారణాల వల్ల గానీ ప్రజల్లో ఏ ఒక్కవర్గం కూడా వివక్షకు గురికాని సమాజం కలిగిన రాజ్యము.
డి. 1929 సెప్టెంబరు 19 నాటి యంగ్ ఇండియా పత్రికలో గాంధీజీ రామరాజ్య భావనను ప్రస్తావించారు.
1. 'ఎ' మాత్రమే నిజం
2. ఎ, బి మరియు సి మాత్రమే నిజం
3. ఎ,బి,సి,డి నిజం 4. డి ఒక్కటే నిజం అయినది.

**28. ఈ క్రింది జతలలో సరి అయిన జతలు గుర్తించండి.**
ఎ. దీక్షా భూమి – అంబేద్కర్ బౌద్ధమతాన్ని తీసుకున్న నాగపూర్‌లోని ప్రదేశం
బి. చైత్యభూమి – అంబేద్కర్ ఘాట్ పేరు
సి. మహాపరినిర్వాణ భూమి – చనిపోవడానికి ముందు అంబేద్కర్ నివసించిన ప్రదేశం
డి. శిక్షా భూమి – లండన్‌లోని అంబేద్కర్ మెమోరియల్.
1. పై నాలుగు ఆప్షన్‌లలో రెండు ఆప్షన్లు నిజం
2. పై నాలుగు ఆప్షన్‌లలో నాలుగూ నిజం
3. పై నాలుగు ఆప్షన్స్‌లో ఎ,బిలు నిజం
4. సి ఆప్షన్ మాత్రమే నిజం

**29. తెలుగు నేలపై మొదటిసారిగా జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశం, అది ఎక్కడ?**
1. బెజవాడ 2. రాజమండ్రి
3. కాకినాడ 4. గుంటూరు

**30. గాంధీజీ దృష్టిలో సహాయనిరాకరణ అంటే అర్థము?**
ఎ. ఎదుటివారి పట్ల సహాయాన్ని నిరాకరించడం
బి. శత్రువుల పట్ల సహాయాన్ని నిరాకరించడం
సి. ఆంగ్లేయులకి ఎట్టి పరిస్థితుల్లోను ఏ విధమయిన పన్నులు చెల్లించకుండా నిరాకరించడం
డి. ఎదుటివారిపట్ల (లేదా) శత్రువుల పట్ల మౌనాన్ని ఆశ్రయించడం
1. ఎ మరియు బి 2. డి
3. సి. 4. ఎ, బి, సి, డి

**జవాబులు :**
1)1, 2)4, 3)1, 4)2, 5)3, 6)2, 7)4, 8)2, 9)3, 10)2, 11)4, 12)4, 13)1, 14)2, 15)4, 16)2, 17)4, 18)3, 19)3, 20)2, 21)4, 22)2, 23)4, 24)2, 25)3, 26)3, 27)3, 28)2, 29)3, 30)3



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## రాజ్యాంగ నిర్మాత విగ్రహం ఎంతో అబ్బుర పరిచింది

**-దళితులు,బహుజనులు స్మృతి వనాన్ని సందర్శించాలి**
**-ప్రపంచ మేదావికి దక్కిన అరుదైన గౌరవం**
**-పల్నాడు దళిత మహాసభ నాయకులు**



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ విజయోత్సవ కార్యక్రమానికి పిడుగురాళ్ల పట్టణం నుండి ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, కార్యదర్శి గారపాటి సంగీతరావు ఆధ్వర్యంలో దళిత నాయకులు బయలుదేరి పిడుగు రాళ్ల పట్నంలోని హైలాండ్ సెంటర్, పోలీస్ స్టేషన్ సెంటర్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు దళిత నాయకులు పూలదండలు వేసి విజయవాడకు వెళ్లారు. ఈ సందర్భంగా పిల్లి చెన్నారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ అధ్యక్షుడు డాక్టర్ కత్తి పద్మారావు పిలుపు మేరకు పల్నాడులోని పిడుగురాళ్ల పట్టణం నుండి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, ఎన్నో ఉద్యమాలు పోరాటాలు ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, ఏపీలో విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని, పల్నాడు ప్రాంతం నుండి గుంటూరులో జరిగిన బ్లూ మార్చ్ ధర్నా లో పాల్గొన్న ఎంతో మంది అంబేద్కర్ వాదులు పోరాటాల ఫలితం నేడు రెండు తెలుగు రాష్ట్రాలలో అంబేద్కర్ భారీ విగ్రహాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని,విజయవాడ అంబేద్కర్ విగ్రహాన్ని చూసి పరితపించామని,అంబేద్కర్ జీవిత చరిత్ర,భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం తెలిపే చిత్రాల గ్యాలరీ అద్భుతంగా వుందని,ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్మృతి వనాన్ని ప్రతి దళితుడు సందర్శించాలని కోరారు. అంబేద్కర్ స్మృతి వనాలు ఏర్పాటుచేసిన రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత మహా సభ మీడియా ప్రతినిధి కోట.బాబు రావు,ట్రెజరర్ జంగం. ప్రభుదాసు,ఉపాధ్యక్షుడు పణితి. నాసరయ్య,సహాయ కార్యదర్శి పణితి దావీదు,కన్వీనర్ రెంటపాళ్ల పిచ్చయ్య,కో కన్వీనర్ గడ్డం జ్ఞానయ్య, కార్యవర్గసభ్యులు జంగాల పుల్లయ్య,జంగం ప్రభుదాస్, రెంటపాళ్ల కృష్ణ,పణితి సుధ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న జనం..

**-వైసిపి అక్రమ పాలనపై విసుగు చెందిన ప్రజలు**
**-నియోజకవర్గంలో వైసిపి భూ దందా**
**-భారీ మెజారిటీతో గెలుపొందుతాం**



పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలో వైసిపి భూదందాలు విచ్చలవిడిగా చేస్తుందని, వారి అక్రమాలతో ప్రజలు విసుగు చెందారని, వైసిపినీ గద్దె దింపేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో వైసిపి నాయకులు 3వేల ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అధికారం తమ చేతుల్లో ఉందన్న ధైర్యంతో నియోజకవర్గంలో కనపడిన ప్రభుత్వ భూములను బినామీల పేరుతో కబ్జా చేస్తున్నారన్నారు. ప్రణాళికతో వారు ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వైసిపి నాయకులు ముందుగా ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో ఆ రికార్డులను సేకరిస్తుంటారని, అనంతరం వాటికి నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి తమ బినామీ పేర్లలమీద పక్కా రిజిస్ట్రేషన్ చేస్తుంటారు అన్నారు. ఇదేవిధంగా నియోజకవర్గ మొత్తం వైసిపి నాయకులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఆరోపించారు. వీటికి సంబంధించి తగిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని ఆయన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పరిసర ప్రాంతంలోని ప్రభుత్వ భూములను వైసీపీ నాయకుల కన్ను పడిందన్నారు. దీంతో వారు భూముల రికార్డులలో తమ బినామీల పేర్లను వ్రాసుకుని వాటిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అన్నారు. అనంతరం ఆ రికార్డులను బ్యాంకులలో తనకా పెట్టి కోట్ల రూపాయలను అర్జిస్తున్నారని పేర్కొన్నారు. దీనికి తార్కాణమే ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సూపర్వైజర్ గా పని చేసే వ్యక్తిపై కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయి అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో టిడిపి జనసేన నాయకుల పై పోలీసుల ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయన్నారు. తమ పార్టీ శ్రేణుల జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు చట్ట ప్రకారం పని చేయాల్సి ఉంటుందని, అంతేకానీ అధికార పక్షానికి వత్తాసు పలికి, వారి చేతిలో కీలుబొమ్మగా మారి తమ పార్టీ వారిని ఇబ్బందులకు గురి చేస్తే రాబోయే రోజుల్లో వారు సమాధానం చెప్పాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో పలనాడులో ఫాక్షన్ ను నిర్మూలించేందుకు కృషి చేసానన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన వైసిపి మరల ఫ్యాక్షన్‌కు పురికొలుపుతుందన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురుని హత్య గావించారని, అనేక మందిపై భౌతిక దాడులకు దిగి వారిని భయభ్రాంతులను గురి చేశారన్నారు. ముఖ్యంగా వైసిపి అక్రమాలను ప్రశ్నించిన వారిని మట్టు పెట్టేందుకు చూస్తున్నారన్నారు. అలాగే నియోజకవర్గంలో 33 ప్రాంతాలలో వైసిపి నాయకులు అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తున్నారు అన్నారు, దీనికి అధికారులు సహకరిస్తున్నారు. నియోజకవర్గంలో వైసిపి మాఫియా రాజ్యమేలుతుందనీ, ఏఒక్క విభాగాన్ని వారు వదిలిపెట్టడం లేదని, తెలంగాణ మద్యం, ఇసుక, గ్రానైట్ అక్రమ రవాణా, గుట్కా, గంజాయి, ముత్తు పదార్థాల రవాణా తో పాటు వ్యాపారులను బెదిరించి వైసీపీ నాయకులు మామూళ్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అక్రమ విధానాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనీ, వైసీపీ ప్రభుత్వాన్ని గద్ద దింపేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని జోష్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల సమన్వయంతో వైసిపి పార్టీ చిత్తు అవటం ఖాయమన్నారు. ఇప్పటికే వైసీపీ నేతలు ఓటమి భయం పట్టుకుందని, అనేకమంది వైసీపీ నాయకులు ఆ పార్టీకి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే కొందరు నాయకులు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారన్నారు. మరికొద్ది రోజుల్లో రాష్ట్ర సాధారణ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు వైసిపికి గుడ్ బై చెప్పి తెలుగుదేశం, జనసేన పార్టీలో అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామాలు చేసి ఇతర పార్టీల కండవాలు కప్పుకున్నారన్నారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపు మరింతమంది వైసిపి నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పటం ఖాయమన్నారు. తెలుగు దేశం జనసేన పార్టీల ఐక్యమత్యంతో నియోజక వర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెన్నులో వణుకు మొదలైందని అన్నారు. అందుకే అమలు కానీ పనులకు ఆ పార్టీ నాయకులు ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన చెప్పిన మాటలు ఎన్నికలకు ముందు 6 నెలలు వరకు రాజకీయ పార్టీలు చేపట్టే కార్యక్రమాలన్ని అసత్యాలని, ప్రజలు నమ్మవద్దని చెప్పారన్నారు. అయితే ఆదివారం ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పట్టణంలోని జానపాడు రోడ్డులోని రైల్వే స్టేషన్ ఫ్లై ఓవర్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారనీ, వీటిని ప్రజలు విశ్వసించాలా అని అన్నారు. అన్యాయాలు, అక్రమాలకు పాల్పడుతున్న వైసీపీ నాయకులకు కేవలం ఒక్క నెల మాత్రమే సమయం ఉందని అన్నారు.

గురజాల నియోజకవర్గంలో టిడిపి జనసేన ఆధ్వర్యంలో రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుంట్ల శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ నాయకులు కామిశెట్టి రమేష్, దూదేకుల ఖాసిం, వాణిజ్య విభాగం నాయకులు కనిగిరి శ్రీనివాసరావు, కోట హరి, బీసీ నాయకులు త్వరగా వీరస్వామి, మైనార్టీ నాయకులు షేక్ బాబావాలి, సయ్యద్ అమిర్ అలీ, ఎస్సీ నాయకులు పణితి రవి, పిల్లి చెన్నారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎస్సీ, ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన

## 20కుటుంబాలు టీడీపీలో చేరిక



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

పట్టణంలోనే తెలుగుదేశం పార్టీ ఆఫీసులో యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో పిడుగురాళ్ల పట్టణం, లెనిన్ నగర్ 32వ వార్డుకు చెందిన ఎస్సీ, ముస్లిం మైనారిటీ సామాజిక వర్గాలకు చెందిన 20కుటుంబాల వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు అధికార పార్టీపై తీవ్ర అసంతృప్తితో, తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి, అభివృద్ధి, సంక్షేమం యరపతినేనితోనే, తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అని నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యరపతినేని శ్రీనివాసరావు అందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన లంజపల్లి మరియబాబు, లంజపల్లి ప్రశాంత్ బాబు, సయ్యద్ ఆదం షఫీ (ముస్లిం) లంజపల్లి ఏసయ్య, లంక సాగర్, కొమ్ము మేరి బాబు, పత్తిపాటి వీరబ్రహ్మం, కొమ్ము సాగర్, గిల్లపోగు ఏసుబాబు, కొమ్ము నరసయ్య, లంజపల్లి ఖుషి ,మంద ప్రేమ్ కుమార్, లంజపల్లి సుందరరావు, బేరిపోగు నాగరాజు, కొమ్ము అశోక్, వేల్పుల మరియదాసు, వేల్పుల కళ్యాణ్, లంజపల్లి సాగర్, లంజపల్లి మరియదాసు, తాళ్లూరి సతీష్, పత్తిపాటి నాగేశ్వరరావుతో 21మంది యరపతినేని కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాసరావు, కొమెర శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తురకా వీరాస్వామి, పల్నాడు జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు వేముల ఆంజనేయులు, పిడుగురాళ్ల పట్టణ ప్రధాన కార్యదర్శి కుంచపు గంగరాజు, పిడుగురాళ్ల పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, గురజాల నియోజకవర్గం వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు దేవళ్ళ రాంబాబు, పిడుగురాళ్ల పట్టణ వడ్డెర సాధికార సమితి అధ్యక్షులు కుంచపు శ్రీనివాసరావు, 292 బూత్ కన్వీనర్ తమ్మిశెట్టి శివాంజనేయులు, 31వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు కొమర జయకృష్ణ, 291 బూత్ కన్వీనర్ ఉప్పుతల మాణిక్యరావు, ఓర్చు శ్రీనివాసరావు,దేవల్ల హనుమంతరావు, గురజాల నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలక చిన్న, పిడుగురాళ్ల పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, 294 బూతు కన్వీనర్ పఠాన్ కాసిం, షేక్ బాషా, దూదేకుల భాష, 295 బూత్ కన్వీనర్ బండారు గంగరాజు, 290 బూత్ కన్వీనర్ గన్నిపోగు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## మెగా డీఎస్సీ కాదు...దగా డీఎస్సీ : కొమ్మాలపాటి శ్రీధర్



పెదకూరపాడు మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఏకాభ ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దగా చేస్తుందని పెద్దకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ జగన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదని దగా డీఎస్సీ అని ధ్వజమెత్తారు. 50,892 ఖాళీలుంటే, 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమే అన్నారు. డీఎస్సీ పేరుతో ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారని ఆరోపించారు. సీఎం జగన్ ప్రతి జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగన్నరేళ్లు జగన్ చేసింది ఏంటని ప్రశ్నించారు. నిరుద్యోగుల ఆశలపై నీళు చల్లేలా బొత్సా కల్లబొల్లి మాటలు చెప్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా చేసిన ఏటా మెగా డీఎస్సీ.. జాబ్ క్యాలెండర్.. 2.32లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయో జగన్ సమాధానం చెప్పాలని నిలదీశారు. యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా జగన్‌మోహన్‌రెడ్డి మార్చారని విమర్శించారు.

కల్తీ మద్యం అమ్మకాలతో మద్యాంధ్ర ప్రదేశ్‌గా గంజాయి ఉత్పత్తిలో నంబర్ వన్‌గా రాష్ట్రాన్ని చేసి గంజాయాంధ్ర ప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేని జగన్ రెడ్డి చేతగానితనంతో రాష్ట్ర వ్యాప్తంగా 1745మంది యువత బల వన్మరణాలకు పాల్పడ్డారని తెలి పారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ 3వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు పట్టుబడటం వైకాపా అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. విద్యార్థుల జీవితాలతో జగన్‌రెడ్డి ఆడుకుంటున్నారని ,జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షను వాయిదా వేయడమంటే... విద్యావ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగించడమే అన్నారు. విద్యా వ్యవస్థతో జగన్‌రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలోవైకాపా అరాచక అవినీతి రాక్షస పాలనతో ప్రజలు విసుకుచెంది రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# మహిళల ఆర్థిక పరిపుష్టి కోసమే ఆసరా

- మహిళల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం
- అబద్ధాలు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలను తిప్పి కొట్టండి
- వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ను దీవించండి
- ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి











దాచేపల్లి,మేజర్ న్యూస్: మహిళల ఆర్థిక పరిపుష్టి కోసమే ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీనగర్ రామాపురం పొందుగుల గ్రామాల్లో ఆసరా చెక్కుల పంపిణీ తో పాటుగా, జలజీవన్ పథకాలకు శంకు స్థాపన చేయడమే కాకుండా, కొన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు డ్వాక్రా మహిళలు విశేషంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలు చేరాయి అన్నారు. ఒకవైపు ప్రభుత్వ పథకాలే కాకుండా, అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం తో పాటుగా, సాగునీరు తాగునీరు కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అన్నారు. గతంలో సమస్యలు తెలుసుకునేందుకు ఎమ్మెల్యేలు ఇంటికి వచ్చేవారు కాదన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతున్నారన్న విషయాన్ని గ్రహించాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కారం చేస్తున్నామన్నారు. గతంలో ఏదో ఒక పార్టీ ఎంపిక చేసిన వారికే పథకాలు అందేవన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో పార్టీతో ప్రమేయం లేకుండా పథకాలు వర్తించే విధంగా చేయగలిగామన్నారు. కృష్ణా నది పక్కనే ఉన్న నోచుకోని గ్రామాలు అనేకం ఉన్నాయి అన్నారు. ఇప్పుడు కృష్ణ జలాలు ప్రతి ఇంటికి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. జల జీవన్ మిషను ద్వారా ఇంటింటికి కులాయిలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు పథకాలు చేపట్టేందుకు మీ సహకారం కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను దీవించాలని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కోరారు. ఆయా గ్రామాల సర్పంచులు, యార్డ్ డైరెక్టర్లు, ఉప సర్పంచులు, ప్రకాష్ రెడ్డి కృష్ణకుమారి, ఎంపీపీ జయశ్రీ బ్రహ్మనాయుడు , మండల కన్వీనర్ కోట కృష్ణ, మండల నాయకులు,అధికారులు పాల్గొన్నారు

## విపక్షాలు, ప్రజాసంఘాలంటే జగన్‌కు ఎందుకంత భయం ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: విపక్షాలు, ప్రజాసంఘాలంటే ముఖ్యమంత్రి జగన్‌కు ఎందుకంత భయం, అని ప్రశ్నించారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. జగన్ సమావేశాలు, సభలు, చివరకు పరామర్శలకు వెళ్లినా ముందుగా ఆ ప్రాంతంలో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నాయకుల్ని అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం దేనికో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా ఎక్కడైనా ముఖ్యమంత్రి వస్తున్నారంటే సమస్యలు చెప్పుకుందామని ప్రతిఒక్కరు ఎదురు చూస్తారు, యడ్లపాడు మండలం లింగారావుపాలెంలో మైదవోలు, లింగారావుపాలెం గ్రామాలకు చెందిన తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలతో ప్రత్తిపాటి సమావేశం నిర్వహించారు. ఎన్నికల సన్నద్ధతపై ఇరు పార్టీల నేతలతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెదేపా-జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగరవేయడమే లక్ష్యంగా శ్రేణు లంతా పనిచేయాలన్నారు. గ్రామాల్లో వైకాపా నాయకులు నమోదు చేయించిన దొంగ ఓట్లను వెలికి తీయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఇదే సమయంలో విపక్షంలో ఉండగా పాద యాత్ర చేసి ఊరూవాడ తిరిగి,జనాల తలలు, బుగ్గలు నిమిరిన ఆప్యాయత ఇప్పుడు ఎక్కడికి పోయిందో కూడా జగన్, వైకాపా సమాధానం చెప్పాలన్నారు ప్రత్తిపాటి. కార్యక్రమంలో నియోజక వర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 94ఏళ్ళ వృద్ధుడును సత్కరించిన ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని చూడాలనే సంకల్పంతో 94 సం.ల వృద్ధుడు అయిన సైదులు కాసు బ్రహ్మానంద రెడ్డితో గల సాన్నిహిత్యంతో కాసు కుటుంబం నుండి వచ్చిన మూడో తరం నాయకుడైన మన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని చూడాలని, కలవాలని నకిరేకల్లు నుండి వచ్చి పిడుగురాళ్లలోని ఎమ్మెల్యేని కలవడం జరిగింది. ఎమ్మెల్యే మీద చూపిస్తున్న ఆప్యాయత, ప్రేమకు ముగ్ధుడై సైదులుని శాలువాతో సత్కరించారు. పెద్దవారిపై తనకు గల ప్రేమను, గౌరవాన్నిఎమ్మెల్యే మహేష్ రెడ్డి చూపించారు.

## అంబేద్కర్ రాజ్యాంగంతో ప్రజాపాలన నడుస్తోంది

**బడుగులకు సముచిత స్థానం కల్పించాం - ప్రోటోకాల్ విషయం నాది కాదు**

**కుటుంబం మన తర్వాత చిన్న చిన్న మనస్పర్థలు ఉంటాయి**

**ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోవాల్సిన పనిలేదు**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి**



దాచేపల్లి, మేజర్‌న్యూస్: అంబేద్కర్ స్ఫూర్తి, రాజ్యాంగంతో నియోజకవర్గంలో ప్రజా పాలన నడుస్తోందని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా నడుస్తుందన్నారు. గత వారం రోజులుగా సాగుతున్న ఈ కార్యక్రమంలో మహిళల నుంటి విశేష స్పందన లభిస్తుందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పథకం ఎంతోమంది మహిళలకు మేలు చేకూరు స్తుందన్నారు. నియోజకవర్గంలో జల్ జీవన్‌మిషన్ కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగిందన్నారు. గామాలపాడులో ఏర్పాటుచేసిన ఆసరా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం విషయంలో ప్రోటోకాల్ విషయం తెరమీదకు వచ్చిందన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాప్రతినిధులను పిలిపించి పిలిచే బాధ్యత అధికారులు అన్నారు. ఒకవేళ పొరపాట్లు ఏమైనా ఉంటే సరిదిద్దుకుంటా రన్నారు. 57 గ్రామాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఎక్కడ జరగని వివాదం తెలుసుకుంటానన్నారు. తీసుకుంటున్నారు. గామాలపాడులో మళ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తెలియజేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ జంగా మీకు వివాదం ఉందట కదా.. విలేకరులు అడగడంతో కుటుంబం అన్న తర్వాత చిన్న చిన్న పొరపచ్చాలు ఉండటం సహజం. అది మేము పరిష్కరించుకుంటాం. ఇందులో ఇబ్బంది ఏముంది. మీరు గురజాలకు చెందిన బీసీ నేతను బెదిరించారట కదా అని ఎమ్మెల్సీ జంగా పేర్కొన్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వైసిపి ఒక కుటుంబం. నియోజకవర్గంలో కుటుంబ పెద్దగా, ఎమ్మెల్యేగా పక్కదారి పడుతున్న వ్యక్తులను మందలించడం సహజం. ఒక పార్టీలో ఉండి.. ఇంకో పార్టీకి వెళ్లాలనుకున్నప్పుడు.. రాజీనామా చేసి వెళ్ళాలి.. అంతేగాని కుప్ప గంతులు వేస్తే ఎలా ఉంటాం.. అని ఎమ్మెల్యే కాసు అన్నారు. దీన్ని వేరే అర్థం గా తీసుకుంటే మేమేం చేస్తాం... కుటుంబ పెద్దగా కచ్చితంగా మందులు ఇస్తాను. అని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వ్యాఖ్యానించారు.

రానున్న ఎన్నికల్లో గతంలో వచ్చిన మెజారిటీ కంటే అదనంగా మెజారిటీ తెచ్చుకుంటామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, జడ్పిటిసి మూలగుల్ల ప్రకాష్‌రెడ్డి కృష్ణవేణి, జై శ్రీ బ్రహ్మానాయుడు, పట్టణ మండల వైసిపి కన్వీనర్లు టమాటా సుభాని, కోట కృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ రమేష్ రెడ్డి, రెండో వార్డ్ ఇంచార్జ్ కోలా జంపాల రెడ్డి తదితరులు ఉన్నారు.